నేడు మున్సిపల్ కమిషనర్‌తో 'సాక్షి' ఫోన్ ఇన్


కె.సుజాత, సత్తుపల్లి కమిషనర్

సత్తుపల్లి
సమయం : మంగళవారం
ఉదయం 10నుంచి
11గంటల వరకు
సెల్ నంబర్ : 98665 73055
అంశం : సత్తుపల్లి పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితి, దోమలు, వ్యాధుల తీవ్రత

క్లుప్తంగా

ఈ కేవైసీపై అవగాహన

బోనకల్: ఈకేవైసీ పై స్థానిక తహసీల్‌లో రేషన్ డీలర్లకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు కార్డులో ఉన్న ప్రతీ ఒక్కరికి ఈకేవైసీ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్ నాయక్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు


గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న సిబ్బంది

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు, అక్షరభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కమలప్రియ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు పోషకాహార విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దుర్గ, సర్పంచ్ కన్నయ్య, ఎంపీటీసీ మాధవి, వార్డు సభ్యుడు రఫీ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీలో గందరగోళం తొలగించాలి


యూనియన్ బ్యాంకు ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా: రైతులకు ప్రభుత్వం అందజేసిన రుణమాఫీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, దాదాపు 70 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకుల ఎదుట రైతుసంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీనివాసరావు, సాంబశివరావు, కృష్ణారావు, మల్లిఖార్జున్, పురుషోత్తం, కృష్ణ, రవి, జానీమియా, సురేష్ తదితరులు పాల్గొన్నారు

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం సొసైటీ పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన రైతులు చప్పిడి కృష్ణ, కూరపాటి బాబురావులు ఇటీవల మృతి చెందారు. వీరి మృతితో గ్రూప్ ఇన్సూరెన్స్ కింద ఒక్కొక్కరికీ రూ.50 వేలు మంజూరయ్యాయి. ఈ నగదును సోమవారం మండలకేంద్రంలోని కోఆపరేటివ్ బ్యాంకు కార్యాలయంలో మృతుల కుటుంబాలకు బ్యాంకు మేనేజర్ మగినం వీరభద్రం, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సూపర్ వైజర్ నాగలక్ష్మి, సీఈఓ వీరారెడ్డి పాల్గొన్నారు.

ఎంఈఓగా రామాచారి బాధ్యతలు స్వీకరణ

ముదిగొండ: ముదిగొండ ఎంఈఓగా బాణాల రామాచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కూసుమంచి ఎంఈఓగా పనిచేస్తున్న ఆయనకు ముదిగొండ ఎంఈఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

కాంగ్రెస్ టికెట్ మాదిగలకు కేటాయించాలి

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి నియోజకవర్గంలో మెజార్టీ వర్గమైన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకుడు ఏపూరి వెంకటేశ్వరరావు, కొలికపోగు వెంకటేశ్వరరావులు అన్నారు. సత్తుపల్లిలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. టికెట్ రాకుండా చేస్తున్న రేణుకాచౌదరిని ఎక్కడ పోటీచేసినా మాదిగలు తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ప్రసాద్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, లక్ష్మణ్, అర్జున్ రావు, రమేష్, ముత్యాలరావు పాల్గొన్నారు.

జమలాపురంలో టీడీపీ నాయకుల పూజలు

ఎర్రుపాలెం: మాజీ సీఎం చంద్రబాబునాయుడుకు బెయిల్ రావాలని కోరుతూ జమలాపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో టీడీపీ నాయకులు సోమవారం పూజలు చేశారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మండల కమిటీ అధ్యక్షుడు దోమందుల సామేలు ఆధ్వర్యాన పూజలు జరిగాయి. నాయకులు మల్లాది హన్మంతరావు, వాసిరెడ్డి శివకుమారి, నన్నపనేని రామారావు, గురిజాల సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యలతో సహవాసం

- సత్తుపల్లి మున్సిపాలిటీలో చెత్తాచెదారం
- పట్టించుకోని పాలకులు.. అధికారుల నిర్లక్ష్యం
- మురికి కూపాలుగా ఖాళీ ప్లాట్లు
- వ్యాధుల భారిన పడుతున్న ప్రజలు


గాంధీనగర్‌కు ఆనుకొని ఉన్న అటవీ స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలు, నిలిచిన మురుగునీరు


జంగాల కాలనీలో ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న మురికినీరు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీలో సమస్యలు తాండవం చేస్తున్నాయి. ఖాళీ ప్లాట్లు పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిడమే కాకుండా మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మున్సిపల్ యంత్రాంగం అప్పుడప్పుడు దోమల నివారణకు స్ప్రేయింగ్ చేయించడం, బ్లీచిగ్, ఫాగింగ్ చేసినా దోమలు మాత్రం ఎక్కువగా ఉంటున్నాయి. దీనికి తోడు ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఎక్కడబడితే అక్కడ నీరు నిలవడంతో.. దోమల తీవ్రత పెరుగుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వడమే కాకుండా.. రోగాల భారీన పడుతున్నారు. వారు విష జ్వరాల భారీన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు.

మురికి కూపలుగా..

పట్టణంలోని వెంగళరావునగర్, ద్వారాకాపురి కాలనీ, అయ్యగారిపేట తదితర ప్రాంతాలలో ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ ప్లాట్లలో పిచ్చి చెట్లతో పాటుగా మురుగునీరు నిల్వ ఉంటుంది దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. శివారుప్రాంతాలు, పలు కాలనీలలో డ్రెయినేజీలు పూర్తి స్థాయిలో లేకపోవటం.. ప్రస్తుత జనాభాకు తగ్గట్టుగా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవటంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పలు కాలనీలలో డ్రెయినేజీల్లో చెత్తాచెదారంతో నిండిపోవటంతో నీరు ముందుకు కదలక దుర్వాసన వెదజల్లడమే కాకుండా ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయి. పలువురు స్థలం ఖాళీగా అగపడితే చాలు వ్యర్థాలు వేస్తుండడంతో దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఆ చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు దుర్వాసనను భరించలేకపోవడమే కాకుండా దోమలు కుట్టడంతో విషజ్వారాల భారీన పడి ఆస్పత్తుల్లో అలమటిస్తున్నారు. ఏది ఏమైన దోమలు మాత్రం పట్టణవాసుల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

మున్సిపాలిటీ	: సత్తుపల్లి
వార్డులు	: 23
జనాభా	: సుమారు 45వేలు
నివాస గృహాలు	: 9,543
మురికివాడలు	: 04
పారిశుద్ధ్య కార్మికులు	: 84
రోజూ వెలువడే చెత్త	: 23 మెట్రిక్ టన్నులు


ద్వారకాపురి కాలనీలో.. ఇలా

దోమలతో అవస్థలు..



దోమలు కాలనీలో బాగా ఉన్నాయి. అవి కుడితే దద్దుర్లు వస్తున్నాయి. ఆ బాధ తట్టుకోలేక పోతున్నాం. వీటి వల్ల ఇంట్లో అందరు జ్వరాల బారినపడ్డారు. మున్సిపాలిటీ అధికారులు బ్లీచింగ్ చల్లించారు. డ్రెయినేజీలు శుభ్రం చేయిస్తున్నారు. అయినా దోమలు తీవ్రత తగ్గటం లేదు. ఖాళీ స్థలాల్లో మురుగు నిలిచి దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి.

– ఎస్.లక్ష్మి, జంగాల కాలనీ, సత్తుపల్లి

ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు



పట్టణంలో దోమల నివారణకు ముమ్మరంగా ముందస్తు చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే పట్టణంలోని 23 వార్డుల్లోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ చల్లించాం. ట్యాంకర్లతో దోమల నివారణ మందును ఇంటింటికి పిచికారీ చేయించాం. రాత్రి వేళల్లో దోమలను అరికట్టేందుకు విస్తృతంగా ఫాగింగ్ నిర్వహిస్తున్నాం. వార్డు ఆఫీసర్లను ప్రత్యేకంగా నియమించి పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటున్నాం.

– కె.మహేష్, మున్సిపల్ చైర్మన్, సత్తుపల్లి

ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె


ఏన్కూరు : సమ్మె శిబిరంలో ఆశా వర్కర్లు


ఎర్రుపాలెం: తహసీల్ ఎదుట..

ఏన్కూరు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆశావర్కర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ బాలాజీ మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు పారితోషకాన్ని రూ.18 వేలు వేతనంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు బానోత్ అమల, సీపీఎం నాయకులు డి.నాగేశ్వరావు, ఏర్పుల రాములు పాల్గొన్నారు.

చింతకాని: స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట.. సీపీఎం మండల నాయకుడు వత్సవాయి జానికిరాములు ఆధ్వర్యంలో.. ఆశా కార్యకర్తలు సమ్మె చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రమేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దేశబోయిన ఉపేందర్, గడ్డం కోటేశ్వరరావు, ఆశాలు కొప్పెర కమల, ఈశ్వరి, ఉమ పాల్గొన్నారు.

బోనకల్: ఆశా కార్యకర్తలు తమ సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బోయినపల్లి వీరబాబు, రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, వల్లంకొండ సురేష్, బందం శ్రీను, పిల్లలమర్రి అప్పారావు, నరేష్ పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ సగుర్తి సంజీవరావు అన్నారు. సోమవారం మండలంలోని తహసీల్ ఎదుట సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మొండ్రు వెంకటరమణ, నండ్రు సుధారాణి, ఏసుమణి, విజయ, మరియమ్మ, వెంకటరావమ్మ, భాయమ్మ, చైతన్య, రోజా ఉన్నారు.

కల్లూరు: సమస్యలు పరిష్కరించాలని సోమవారం స్థానిక ప్రభుత్వాస్పత్రి ఎదుట ఆశాలు సమ్మెకు దిగారు. కార్యక్రమంలో కల్లూరు ఆశ కార్యకర్తల యూనియన్ నాయకురాలు సమాదానం, పి.వసంత, ఎ.నిర్మల, కె.సుగుణ పాల్గొన్నారు.


చింతకాని: తహసీల్ ఎదుట సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తలు


కల్లూరు: శిబిరంలో ఆశా కార్యకర్తలు

సత్తుపల్లి సొసైటీలో 125 మందికి రుణమాఫీ


రైతులకు కొత్తరుణాలు అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ కృష్ణయ్య

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి సొసైటీ పరిధిలో 125 మంది రైతులకు రూ.67,70,000లు రుణమాఫీ అయిందని సత్తుపల్లి సొసైటీ అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో సోమవారం రైతులకు రుణమాఫీ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 70మంది రుణమాఫీ అయిన రైతులకు రూ.35,40,000 తిరిగి రుణాలు పంపిణీ చేశారు. రైతాంగానికి అండగా నిలిచిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కర్నాటి వెంకటనారాయణరెడ్డి, చింతకుంట్ల వెంకటాచారి, కోటా సత్యనారాయణ, బొంతు శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

రైతులకు కొత్త రుణాలు అందజేత..

కల్లూరు రూరల్: మండలంలోని చెన్నూరు సొసైటీ పరిధిలో గల రైతులకు గతంలో తీసుకున్న రుణాలు మాఫీ అవ్వడంతో తిరిగి అదే రైతులకు సోమవారం కల్లూరు డీసీసీబీ బ్యాంక్ ద్వారా చెన్నూరు సొసైటీ అధ్యక్షుడు పాలెపు రామారావు రుణాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణం తీసుకున్న 58 మంది సభ్యులకు రూ.17,18,500 లక్షలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, మోదుగు వీరయ్య, మేకలకృష్ణ, డీసీసీబీ మేనేజర్ నాదెండ్ల రాణి, అసిస్టెంట్ మేనేజర్ పుష్ప, సూపర్ వైజర్ షేక్ జానిమియా, సొసైటీ సీఈఓ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

బోనకల్: ఓటర్ జాబితాపై తహసీల్దార్ పున్నం చందర్‌కు సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బోనకల్ గ్రామంలోని ఓటర్ లిస్ట్‌లో తమ పేర్లను నివాసం ఉంటున్న ఇళ్ల ప్రకారం సీరియల్‌లో లేకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని వినతిలో పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న 12 వార్డులలో ప్రతి వార్డులో ఓటర్లు సీరియల్ ప్రకారం లేకుండా అక్కడక్కడా ఉండడం వలన పోలింగ్ భూత్‌లో ఓటర్లను గురించడం కష్టమౌతుందన్నారు. ప్రస్తుతం ఓటర్ లిస్ట్‌లో ఇంటి నంబర్లు ఎప్పటిఓ ఉండడం వలన వాటిని తొలిగించి కొత్త నంబర్లను నమోదు చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, బిక్కా విశ్వనాథం, రామారావు తదితరులు ఉన్నారు.

ఈఓఆర్డీకి..

పెనుబల్లి: పంచాయతీ శాఖలో టెక్నికల్ వ్యవస్థలో గత 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఈఓఆర్డీకి వినతిపత్రం అందజేశారు. పంచాయతీలోని పనులన్నీ కంప్యూటరీకరణం చేయడంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కంప్యూటర్‌లో నమోదు చేస్తున్నామన్నారు. ఇన్ని విధాలుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత, కనీసవేతనం, ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని లేకుంటే ఉద్యమం బాట పట్టనున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.

నిధులు కేటాయించండి


కేటీఆర్‌కు మొక్క అందజేస్తున్న ఎమ్మెల్యే

వైరా: వైరా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములునాయక్ కోరారు. ఈసందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆయన కోరారు. హైదరాబాద్‌లో సోమవారం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే రాములునాయక్ మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపాక నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించారు.

కాంగ్రెస్‌లో చేరికలు


పార్టీలో చేరినవారితో పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వేంసూరు: మండలంలోని మొద్దులగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ నాయుడు బాపూజీ ధనలక్ష్మి, ఉపసర్పంచ్ తాత గణపతి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాధినేని మోహన్‌రావు, సీనియర్ నాయకులు మిరియాల మల్లేశ్వరరావు, లింగాల రామారావు, శాకమూడి బ్రహ్మయ్య, సాదినేని వెంకట్రామయ్య, కర్రి నాగేశ్వరరావులతో పాటు గ్రామానికి చెందిన 70 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కొండూకు సుధాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అట్లూరి సత్యనారాయణరెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, కనమత రెడ్డి రంగారెడ్డి, బండి వెంకటేశ్వరరెడ్డి, గుగులోత్ బాషా నాయక్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి తుమ్మలను కలిసిన సూరంపల్లి

కొణిజర్ల: కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు చేరుకున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎల్‌డీఎం చైర్మన్ సూరంపల్లి రామారావు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ, రాజకీయ పరిస్థితులు గురించి చర్చించారు

'మధ్యాహ్న' కార్మికులు ధర్నా

కల్లూరు: తమ సమస్యలు పరిష్కరించాలని కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి, వేంసూరు మండలాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, దండు ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, యోబు, భాస్కర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ధర్నా..

సత్తుపల్లిటౌన్: వేతనాలు పెంచాలని.. ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాల నాయకులు పాండు, ఝాన్సీ, చంద్రశేఖర్, సర్వేశ్వరరావు, ఉదయశ్రీ, సుశీల, రామేశ్వరి, సత్యావతి, పద్మ, జీవమ్మ, ఆదిలక్ష్మి, రాణి పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

తల్లాడ: హైదరాబాద్‌లో జరిగిన సుమన్ చోంటో ఖాన్ జాతీయ కరాటే పోటీల్లో తల్లాడకు చెందిన బాలభారతి విద్యాలయం విద్యార్థులు వివిధ విభాగాల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో గెలిచిన విద్యార్థులను అభినందించారు. బాలికల విభాగాల్లో.. బ్లూబ్ బెల్ట్‌లో కటికి నికితా గోల్డ్ మెడల్ సాధించగా.. బ్రౌన్ బెల్ట్‌లో కటికి సిద్ధార్థ్ సిల్వర్ మెడల్ సాధించింది. బాలుర విభాగంలో.. నాన్ బ్రౌన్ బాలుర విభాగంలో.. మర్రి మను గోల్డ్ మెడల్ సాధించగా.. నాన్ బ్రౌన్‌బెల్ట్‌లో ధనుష్, గాదె ఉదయ్‌కిరణ్లు బ్రాంజ్ మెడల్ సాధించారు. వైట్ బెల్ట్ బాలుర విభాగంలో బండ్ల సాత్విక్ బ్రాంజ్ మెడల్ సాదించాడు. ఈ విద్యార్థులను మండల విద్యాశాకాధికారి ఎస్.దామోదరప్రసాద్, కెఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ రామారావు, కరాటే కోచ్ ఎం.బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

లఘు నాటిక పోటీల్లో..

మధిర: భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన స్కిట్ (లఘు నాటిక) పోటీల్లో మధిర పట్టణానికి చెందిన భరత్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. సోమవారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఓటు హక్కుపై అవగాహన అనే స్కిట్ రాష్ట్రస్థాయి ఎంపిక లిస్టులోకి చేరింది. ఖమ్మంలో జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భరత్ స్కూల్ విద్యార్థులను భరత్ విద్యాసంస్థల అధినేత శీలం విద్యాలత, వెంకటరెడ్డి ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమ, రవీందర్ రెడ్డి, స్రవంతి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

ఇబ్బందులకు గురిచేస్తున్నారు..

సత్తుపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బెజవాడ సాయిశేషు ఆరోపించారు. సోమవారం ఎస్ఎఫ్ఐ సత్తుపల్లి మండల నూతన కమిటీని స్థానిక బాలుర ప్రభుత్వ కళాశాలలో ఎన్నుకున్నారు. అనంతరం సత్తుపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులుగా వి.యశ్వంత్, వి.వెంకటేశ్వరరెడ్డితో పాటు మరో 12మందిని నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగకృష్ణ, సత్తుపల్లి డివిజన్ నాయకులు వంగా దత్త సత్య, కైఫ్, వెంకటేష్, తరుణ్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

తల్లాడ: హైదరాబాద్ ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో అక్టోబర్ 6,7,8 తేదీల్లో నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లను సోమవారం తల్లాడ మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఫొటో గ్రాఫర్లు ప్రశాంత్ చెర్రీ, కరుణాకర్ రెడ్డి, ఎస్కె.ఆసీఫ్, నరేష్ పాల్గొన్నారు.

పండిట్ దీనదయాళ్ జయంతి

ఏన్కూరు: పండిట్ దీనదయాళ్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీనదయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నల్లమోతుల రమేష్, కొవూరి నాగేశ్వరావు, రెంటపల్లి నారాయణ, మోరబోయిన కృష్ణ, వజేనేపల్లి దర్గయ్య, బింగి న వ్య, గాజుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో జియో ఫైబర్ సేవలు ప్రారంభం


జియో 5జీ రూటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కల్లూరు: కల్లూరులో జియో ఫైబర్ ఇంటర్నెట్ సేవలను రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, కొత్తగూడెం జియో మేనేజర్ శ్రీపతి శ్రీనివాసరావులు సోమవారం ప్రారంభించారు. జియో ఫైబర్ ఇంటర్నెట్, కేబుల్, ఓటీటీ సర్వీసులు, ఫోన్ సర్వీసులు అన్ని ఒకే కనెక్షన్‌తో ఉండే విధంగా వివిధ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వినియోగదారులకు మరిన్ని సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిపోర్టింగ్ మేనేజర్ హరి, అసిస్టెంట్ మేనేజర్ బాబు, జియో డిస్ట్రిబ్యూటర్ నల్లపురెడ్డి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చనలు, అన్నదానాలు


సత్తుపల్లి నియోజవర్గంలో..


సత్తుపల్లిటౌన్: గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య, కౌన్సిలర్ రాధిక


సత్తుపల్లిరూరల్: నారాయణపురంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ బి.రామానుజం

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్/తల్లాడ/కల్లూరు/కల్లూరురూరల్/పెనుబల్లి: శ్రీగణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లి మండలం, పట్టణాలలో సోమవారం గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంటిఆస్పత్రిరోడ్, ఎన్టీఆర్, సిద్ధారంరోడ్, విరాట్‌నగర్‌లోని ఉత్సవ కమిటీల ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా తల్లాడ మండలంలోని గణేశ్ మండపాల వద్ద కొత్త మిట్టపల్లి మెయిన్ సెంటర్‌లో డీసీఎంఎస్ రాయల వెంకటశేషగిరిరావు, పద్మావతి దంపతుల సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు ప్రారంభించారు. తల్లాడలోని కొత్తగూడెం రోడ్డులో గేణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, వినాయకుడికి అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా కల్లూరులో మండలంలోని పేరువంచ యూత్ ఆధ్వర్యంలో.. ఖాన్‌ఖాన్‌పేట రామాలయం వద్ద ఉన్న గణేశ్ విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు కొండూరి సుధాకర్ ప్రారంభించారు. పెనుబల్లిలోని వీయంబంజరలోని సోమ్లానాయక్ తండాలో.. అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై జి.సూరజ్ ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాసా వెంకటేశ్వరావు, కాటేపల్లి కిరణ్, వెంగళ సురేష్, కేసరి మధుసూదన్‌రెడ్డి, గుమ్మా రాఘవులు, గోపాలరావు, నరేష్, కిరణ్, కృష్ణ, సత్యనారాయణ, జనార్దన్, మైబూ, బీఆర్ఎస్ మండల కార్యదర్శి భుక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గంలో..


మధిర: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న మల్లు నందిని, తదితరులు

మధిర/చింతకాని/ముదిగొండ: ప్రతి ఒక్కరికీ బొజ్జ గణపయ్య ఆశీస్సులు ఉండాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క తెలిపారు. మధిర పట్టణంలోని స్టేషన్ రోడ్డులో 15వ వార్డు వర్తక సంఘం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. అదే విధంగా మండలంలోని కొదుమురుతో పాటు పలు గ్రామాల్లో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదానాలు చేశారు. ముదిగిండ మండలంలోని అయ్యగారిపల్లి, కమలాపురం, ముదిగొండ, గోకినేపల్లిలో.. కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలల్లో వార్డు కౌన్సిలర్ కోనా ధని కుమార్, మాజీ కౌన్సిలర్ సుచరిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు, సిద్ధంశెట్టి సందీప్, సాయి, ఉపేంద్ర, టింకు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైరా నియోజకవర్గంలో..


కొణిజర్ల: సర్పంచ్ రామారావును సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

కొణిజర్ల/కారేపల్లి: గణేష్ నవరాత్రుల్లో భాగంగా.. కొణిజర్ల బీసీ కాలనీ, గాంధీ బజార్‌లో మహిళలు సామూహిక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానాలు చేయగా.. వాటిని సూర్పంచ్ రామారావు ప్రారంభించారు. అదే విధంగా కారేపల్లి మండలంలోని కారేపల్లి బీసీ కాలనీ, యాదవ్ నగర్, భారత్ నగర్ కాలనీల్లో గణేష్ మండపాల వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కారేపల్లి వెంకటసాయి నగర్, వెంకిట్యాతండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ఘనంగా శోభయాత్ర నిర్వహించి, సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.